క్లుప్తంగా

కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి కృషి



కేటీదొడ్డి: మండలంలోని గ్రామాల్లో కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ రాజశేఖర్ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పురం తదితర గ్రామాల్లో రూ.22లక్షలతో కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు శుభకార్యాలు నిర్మించుకునేందుకు అనుకూలంగా కమ్యూనిటీహాళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రామకృష్ణనాయుడు, సర్పంచ్ రాజు, గుడికల్ స్వామి ఖాజాహుస్సేన్, పీరస్వామి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వ్యాధులు దూరం



రాజోళి: చిరుధాన్యాలు తీసుకోవడంతో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని వ్యవసాయ శాస్త్రవేత్త అనిత అన్నారు. మండలంలోని తూర్పు గార్లపాడులో మంగళవారం చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజూ వారీ ఆహారంలో కొర్రలు, సామలు, రాగులు వంటి వాటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఈనెల 13న గ్రామంలోని మహిళలకు వంటల పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం అంగన్‌వాడీ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శేషమ్మ, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఏఈఓ ఇబ్రహీం, కార్యదర్శి ఖలీం పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు

మానవపాడు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం డాక్టర్ రిజ్వానా తన్వీనర్ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది మహిళలకు పలు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. సత్యనారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, తిరుమల్‌రావు, సాజహాన్ పాల్గొన్నారు.

జోరుగా వ్యవసాయ పనులు

ఉండవెల్లి: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో పొగాకు, మిర్చినారు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పలు గ్రామాల్లో కూలీల కొరతతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురువడం వల్ల పంట పొలాల్లోకి యంత్రాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

మహిళలకు అండగా 'మిషన్ శక్తి'



ఆత్మకూర్: శిశు సంక్షేమ శాఖ, డీహెచ్ ఈడబ్ల్యూ మిషన్‌శక్తి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, విద్యార్థినులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉద్యోగులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో మిషన్‌శక్తి జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులు మానసిక, శారీరక వేధింపులకు గురవుతుంటే మిషన్‌శక్తికి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ర్యాగింగ్ ఇతర సమస్యలు తలెత్తినప్పుడు 1098, 100, 181, 14567 హెల్ప్‌లైన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కేసు నమోదు

పెబ్బేరు రూరల్: మండలంలోని రంగాపూర్ శివారులో 44వ జాతీయ రహదారిపై శ్రీజయ గురు దత్త దాబాలో మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో మంగళవారం తనిఖీ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జగదీశ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు 44వ జాతీయ రహదారిపై ఉన్న దాబాల్లో మద్యం అమ్మకూడదని నిబంధనలు ఉన్నా.. అందుకు విరుద్ధంగా దాబాలో మద్యం అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రూ.11 వేల విలువ చేసే మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు యజమానులు సత్యనారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డిపై కేసులు నమోదు చేసి, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులకు అప్పజెప్పామన్నారు.



కేటీదొడ్డి మండలం నందిన్నె పాఠశాలలో..



అయిజ జూనియర్ కళాశాలలో..



అలంపూర్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

నవసమాజ నిర్మాతలు.. ఉపాధ్యాయులు

గద్వాల: నవసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని పలువురు కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో సన్మానించారు. జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ, తపస్, యూటీఎఫ్, టీటీయూ, సోషల్ ఫోరం, ఎస్టీయూ తదితర సంఘాల నాయకులు సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రగతి విద్యానికేతన్‌లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

గద్వాల అర్బన్: ప్రతి విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అన్నారు. కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు.

అలంపూర్ రూరల్: పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యున్నతమైనదని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు షాహిన్‌బేగం, శ్రీనివాసులు, అన్నపూర్ణ, రేవతి, మహేశ్వరమ్మ, కృష్ణవేణమ్మ, ఎండీ షరీఫ్, హనీఫ్, పద్మనాభరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు బాలాజీ కృష్ణకుమార్, హేమలత, పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్రామయ్యశెట్టి, కౌన్సిలర్ సుదర్శన్‌గౌడ్, జయరాముడు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌లింగం, అధ్యాపకులు రామాంజనేయులుగౌడ్, నర్సింహులు, భాగ్యలక్ష్మి, గోవర్ధన్‌శెట్టి, హెచ్ఎంలు ఇమానియేల్, రాజశేఖర్, శ్వేతారాణి, ఉపాధ్యాయులు రమాదేవి, ప్రభావతి, వీరేశ్వరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేష్, నర్సింహులు, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

అయిజ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ ఎమ్మార్సీ భవనం ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పీఆర్టీయూ టీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణాబాయి, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, దేవేందర్‌రెడ్డి, శేషన్న, విజయసారథిరెడ్డి, మనోహర్‌బాబు, హరుణ్ రషీద్, సిద్దయ్య, బలరాముడు, వెంకట్రావు, చెన్నారెడ్డి, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.



మానవపాడులో సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని రైతువేదికలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పుల్లూరు గురుకుల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్, వైస్‌ఎంపీపీ దేవన్న, ప్రిన్సిపాల్ దేవానందం పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని చాగదోన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఎంపీపీ విజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

మానవపాడు: మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ శివప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సిరాజ్, హెచ్ఎం విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



గద్వాల మహిళా డిగ్రీ కళాశాలలో..



మల్దకల్‌లో..



గద్వాలలో కరాటే మాస్టర్ శ్రీహరిని సన్మానించిన క్రీడాకారులు



వడ్డేపల్లి ఎమ్మార్సీ కార్యాలయంలో..



ఉండవెల్లిలో..

విద్యార్థికి సన్మానం



గద్వాల అర్బన్: మండలంలోని చెనుగోనిపల్లికి చెందిన అశోక్ ఆలిండియా మెడికల్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) ఫలితాల్లో 476 మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అశోక్‌ను సన్మానించి అభినందించారు. వైద్యవిద్యలో రాణించి గద్వాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, వేణు, చాంద్‌పాషా, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

గట్టు మండలం బోయలగూడెం, ధరూరు మండలం సోంపురం గ్రామాలకు చెందిన పలువురు జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిమ్మప్ప, ఉరుకుందు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



గద్వాల అర్బన్: నేషనల్ హెల్త్ మిషన్ స్కీం పరిధిలో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్‌లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారంతో రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశన్న, హన్మంతు, నర్సింహులు, సిరాజుద్దీన్, శివ కుమార్, సుజాత పాల్గొన్నారు.

నియామకం

ధరూరు: ఆరెకటిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని నెట్టెంపాడుకు చెందిన ధర్మకారి గోపాల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్‌కు సంఘం జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.

మౌలిక వసతులు కల్పించకుంటే ఉద్యమిస్తాం



పాఠశాల ఆవరణలో నిలిచిన నీటిని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

అయిజ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకపోతే ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో వర్షపునీరు నిలువడంతో విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లలేకపోతున్నారని తెలిపారు. నీటి నిల్వతో దుర్వాసన వెదజల్లుతుందని, దోమలు వృద్ధి చెంది విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు సమీప ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుంటే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తిరుమలరెడ్డి, ప్రదీప్‌కుమార్, భగత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పోలింగ్



ఓటు వేస్తున్న విద్యార్థిని

గట్టు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో 10మంది విద్యార్థినులు పోటీ చేయగా, మొత్తం 441మందికిగాను 404మంది విద్యార్థినులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకుముందు ప్రత్యేకాధికారి గుంటి గోపిలత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను తెలియజేసేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణాధికారిగా స్వప్న వ్యవహరించారు.

ఘనంగా అల్లిపీరస్వామి ఆరాధనోత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

కేటీదొడ్డి: మండల కేంద్రంలో గుడికల్ అల్లిపీరస్వాముల ఆరాధనోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పీఠాధిపతి గురు గాజీహుస్సేన్ పీరస్వామి ముఖ్యఅతిథిగా హాజరై ప్రవచనాలు చెప్పారు. మానవుడి దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు ఆధ్యాత్మిక చింతనతోనే దూరమవుతాయని తెలిపారు. చెడు వ్యసనాల నివారణ, జ్ఞాన సముపార్జనకు గురుకృప అవసరమన్నారు. కులమతాలకు అతీతంగా కలిసిమెలసి ఉండాలన్నారు. అంతకుముందు బాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవాలకు తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు అశేషంగా తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రేమలతకు టికెట్ ఇస్తే గెలిపించుకుంటాం



మాట్లాడుతున్న సంఘం నాయకులు

శాంతినగర్: అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రేమలతకు అవకాశం కల్పిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మాదాసి, మాదారి కురువ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శాంతినగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో కురువలకు 40వేల ఓటుబ్యాంక్ ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రేమలతకు టికెట్ కేటాయిస్తే సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ఠాగూర్ కృష్ణ, గౌరవాధ్యక్షుడు పెద్ద సోమన్న, తాలూకా అధ్యక్షుడు మల్లికార్జున్, రామాంజనేయులు, రామాపురం కృష్ణ, రాముడు, వడ్డేపల్లి కృష్ణ, తిక్కయ్య, తిప్పన్న, వెంకటస్వామి, అడివన్న, ప్రవీణ్, రవి ఉన్నారు.

ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదు..



గద్వాల అర్బన్: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మున్నాభాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండో స్థానం, బీజేపీ మూడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం డీకే అరుణ బీజేపీలో ఉన్నారని, మూడోస్థానంలో నిలిచిన పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి మారాల్సి ఉంటుందని తెలిపారు. అల్తాఫ్ హుస్సేన్, రఫీ, వసీం ఉన్నారు.

నేడు దివ్యాంగుల భరోసా సభ



అయిజ: బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎంబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగుల భరోసా సభ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కేశవరావు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున సభాస్థలాన్ని మార్చినట్లు తెలిపారు. కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని, దివ్యాంగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రోడ్లను బాగు చేయండి

ఉండవెల్లి: గ్రామీణ రోడ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయని బీఎస్పీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని డి.బూడిదపాడు రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉండవెల్లి నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు రాకపోకలు సాగించలేకపోతున్నారన్నారు. రోడ్లకు వెంటనే మరమ్మతు చేయించాలని, లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రభుదాసు, శోభారాణిగౌడ్, నాగేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



మాట్లాడుతున్న సీడీపీఓ కమలాదేవి

మల్దకల్: చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ కమలాదేవి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. బరువు, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులకు పోషకాలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో పోషణ మాసోత్సవాలు నిర్వహించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ కృష్ణయ్య, సూపర్‌వైజర్లు నాగరాణి, బాలమ్మ పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



ధరూరులో వినతిపత్రం అందజేస్తున్న సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు

ధరూరు: సమగ్రశిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలువులు ఇవ్వాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్, కేజీబీవీ ఎస్ఓ యాదమ్మ, సీఆర్‌పీలు బతుకన్న, నర్సింహులు, పాపయ్య, యుగంధర్, పీపీఐలు పాల్గొన్నారు.

ఉండవెల్లి: సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్యాంరాజు, రవికుమార్, శ్రీదేవి, ధనుంజయ్, జమున పాల్గొన్నారు.

అయిజ: సమగ్రశిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తహసీల్దార్ షహిదాబేగంకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే బుధవారం నుంచి సమ్మె చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చెన్నబసమ్మ, కృష్ణవేణి, మద్దమ్మ, స్వాతి పాల్గొన్నారు.

గట్టు: సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీధర్, నర్సింహులు, రేణుక, సురేఖ పాల్గొన్నారు.

మానవపాడు: సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ జుబెర్ మొహినుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. వీరేష్‌గౌడ్, సుదర్శన్, మెహరున్నీసాబేగం, ప్రియదర్శిని, శ్రావణి, రేణుక, శశిధర్, చాంద్‌భాషా పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పెబ్బేరు రూరల్: మండలంలోని తోమాలపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కద్రె బుచ్చన్న అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకులు విషయాన్ని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి తెలియజేయడంతో రూ. 5 వేలు ఆర్థిక సాయం పంపించారు. స్థానిక నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో రంగన్న, శివకుమార్, సురేందర్‌గౌడ్, రమేష్, ఉమేష్‌గౌడ్, చిన్న మాసన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.